## నూతన కమిటీకి ముప్పు అభినందనలు



**ప్రజాపక్షం/నాగారం:** నాగారం మున్సి పాలిటీ పరిధిలోని 16వ వార్డు రాజ్‌సు ఖ్‌నగర్ కాలనీ ఎన్నికల్లో భారీ మెజా రిటీతో గెలుపొందిన కాంగ్రెస్ ప్యానల్ నూతన కమిటీకి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షులు దాసు ప్యానెల్‌కు ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి

## స్టేషనరీ షాపు ప్రారంభం

**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ :** చింతల్ డివిజన్ చంద్రానగర్ లో రాజేష్ కచ్వ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ మేఘరాజ్ స్టేషనరి షాపును ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మహమ్మద్ రఫీ, రంగారెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, మైనార్టీ నాయకులు మక్సూద్ అలీ, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, సత్యనారాయణ, మహిళా నాయకురాలు మోహరున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/దమ్మాయిగూడ :** మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి, మేడ్చల్ ఎంఎల్ఎ చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం పలు చోట్ల దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధలోని 14వ వార్డులో రూ.30లక్షలతో, 13వ వార్డులో రూ.25 లక్షలతో,17వ వార్డులో 13.50 లక్షలతో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, 8వ వార్డులో 28 లక్షలతో, డ్రైనేజీ పనులు, 4వ వార్డులో 35లక్షలలతో పలు చోట్ల సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా 2వ వార్డు ఆర్‌జికె కాలనీలో రూ.75లక్షలతో కమ్యూనిటీ హాలు పనులకు మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీతగౌడ్‌తో కలసి ఎంఎల్‌ఎ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగమణి,కౌన్సిలర్లు నానునాయక్, మంగళపురి వెంకటేష్,సంపనబోలు స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

## ఆరు కిలోల గంజాయి స్వాధీనం



**ప్రజాపక్షం/చర్లపల్లి :** నిషేధిత డ్రగ్స్, గంజాయి అమ్మిన, కొన్నా కఠిన చర్యలు తప్పవని మేడ్చల్ జిల్లా అబ్కారి అధి కారి నవీన్‌కుమార్ హెచ్చరించారు. జిల్లా అబ్కారి ఉప అధికారి ముకుంద్ రెడ్డి ఆదేశాలతో అబ్కారి సిఐ భారత్ భూషణ్ ఆధ్వర్యంలో ఆదివారం చర్లపల్లి,రాంపల్లిలో దాడులు నిర్వహించి గంజాయి అమ్ముతున్న ఇద్దరిని మధ్య ప్రదేశ్‌కు చెందిన హరికు షావా వద్ద నాలుగు కిలోలు, ఒరిస్సాకు చెందిన బైనాథ్ బిస్వాల్ వద్ద రెండు కిలోల గంజా యిని పట్టుకుని ఘట్‌కేసర్ అబ్కారి స్టేషన్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి వీరి వద్ద రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచర్ అరెస్టు





**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** రెండు రోజుల క్రితం గీతానగర్ ప్రాంతంలో మహిళ మెడలోంచి బంగారు గొలుసు లాక్కొని పరారైన స్నాచర్‌ను నేరేడ్ మెట్ పోలీసులు అరెస్టు చేసారు. వరంగల్ జిల్లా ఎలకుర్తి ప్రాంతానికి చెందిన నిందితుడు మంతుర్తి హరీష్(29) శనివారం రాత్రి ఎస్ఐ చంద్ర శేఖర్, క్రైం సిబ్బంది అమ్ముగూడ రైల్వేస్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా వెనుక నంబర్ ప్లేట్ లేని బైకుపై తిరుగుతుండగా అదుపులోకి తీసుకొన్నారు. తదుపరి దర్యాప్తులో గత గురువారం గీతానగర్ కాలనీలో మహిళ మెడలోంచి బంగారు గొలుసు స్నాచింగ్ చేసింది తానే అని అంగీకరిచటంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. నిందితుడు సంచరిస్తున్న బైకు సైతం చోరీ చేసిందేనని పోలీసులు తెలిపారు.

## వైభవంగా గట్టు మైసమ్మ జాతర



**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** గట్టు మైసమ్మ జాతర అంగరంగ వై భవంగా జరిందే. భక్తులు తెల్ల వారు జామునుంచి అమ్మ వారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్న భక్తులు గట్టు మైసమ్మ ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటి కుల సంఘాల పెద్దలు జాతరను ఎటువంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలను తీసుకున్నారు. గట్టు మైసమ్మ జాతర ఘట్టాల్లో ప్రధానమైంది భవిష్యవాణి భక్తులకు వినిపించారు. తనను కొలిచేవారికి కొంగు బంగారమవుతానన్నారు. పోతారాజు విన్యా సాలు ,శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి. గట్టు మైసమ్మ అమ్మవారిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపి ఈటల రాజేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## మంచి నీటి సమస్యకు పరిష్కారం



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** మంచి నీటి సమస్య పరి ష్కారానికి గాను జలమండలి అధికారులు జోహార్‌నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వాల్వ్‌ను ఈస్ట్ ఆనంద్‌బాగ్ కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. గత కొద్ది రోజు లుగా ఈ ప్రాంతంలో సరైన ప్రె షర్‌తో మంచి నీరు రాక పోవటం వల్ల తమకు సరి పడే విధంగా మంచి నీరు రావటం లేదని బస్తీవాసులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోహార్ నగర్ సొసైటీ అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి జాన్, ఉపాధ్యక్షుడు కాశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టిక్ ట్యాంక్‌ను తలపిస్తున్న గండిమైసమ్మ స్టేడియం

### అవస్థలు పడుతున్న క్రీడాకారులు, స్థానిక ప్రజలు

**ప్రజాపక్షం/దుండిగల్ :** హెచ్‌ఎండిఎ, మున్సిపల్ అధికారులు, పాలకుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. డబల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలో సెప్టిక్ ట్యాంక్ లేకపోవడంతో గండిమైసమ్మలోని జ్యోతిరావు పూలే స్టేడియం పరిసరాలు డ్రైనేజీతో నిండి దుర్వాసన వేదజల్లుతూ అధ్వాన్నంగా మారాయి. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్స్ ఇళ్లల్లో కనీస వసతులు లేక లబ్ధిదారులు నానా అవస్థలు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పేద ప్రజల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణాన్ని అప్పటి ప్రభుత్వాలు హెచ్‌ఎండీఏ అధికారులకు అప్పగించారు. డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్ల సముదాయాన్ని నిర్మించిన హెచ్‌ఎండీఏ అధికారులు కనీస వసతులైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యాల తోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది.



కనీస వసతులు కల్పించాల్సిన హెచ్‌ఎండీఏ అధికారులు చేతులు ఎత్తేయడం, సౌకర్యాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు విఫలం కావడంతో లబ్ధిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పాలకులకు పబ్లిసిటీ పై ఉన్న శ్రద్ధ కనీస వసతులు లేకపోవడం ఆందోళన కలిగించే విషయం, డ్రైనేజీ పొంగిపొర్లుతూ స్టేడియం పరిసరాలలో మురికి నీరు ఏరులై పారుతూ దుర్వాసన వేదజల్లుతుండడంతో క్రీడాకారులు, స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సుమారు 6 సంవత్సరాలపాటు ప్రారంభానికి నోచుకోలేదు. 2018 లో సార్వత్రిక ఎన్నికలు రావడం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్లను హడావిడిగా ప్రారంభించి వసతులు గాలికొదలేశారు. ఇళ్ల నిర్మాణాన్ని 15 బ్లాకులుగా విభజించి 1700 ఫ్లాట్స్ నిర్మాణం చేపట్టారు. 2018 లో సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో కనీస వసతులను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించింది. ఇప్పటికే సుమారు 900 ఇళ్లల్లో గృహ ప్రవేశాలు జరిగాయి. సెప్టిక్ ట్యాంక్ లేకపోవడంతో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నుండి డ్రైనేజీ జ్యోతిరావు పూలే స్టేడియంలో లోకి ఏరులై పారుతుండడంతో పరిసర ప్రాంతాలు దుర్వాసన వేదజల్లుతూ అగమ్యగోచరంగా మారాయి. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుండి పైప్‌లైన్ ద్వారా స్టేడియం వైపు డ్రైనేజీ వదలడంతోనే సమస్య తలెత్తినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## నిఘా నేత్రాలతోనే నేరాలు కట్టడి

### సిసి కెమెరాలు ప్రారంభించిన మలిపెద్ది సుధీర్ రెడ్డి



**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** కీలకమైన కేసులను ఛేదించడంలో సిసి కెమెరాలు ఎంతో దోహదపడతాయని మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాపసింగారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మల్లి పెద్ది సుధీర్ రెడ్డి తన సొంత నిధులతో 8 సిసి కెమెరాలు దాదాపు 55 వేల వ్యయంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఆదివారం సుధీర్ రెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సిసి కెరాల ఏర్పాటు ప్రతి ఒక్క కాలనీలకు రక్షణగా నిలుస్తున్నాయని, దొంగతనాలు జరగకుండా ఉపయోగపడుతున్నాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలో అడుగడుగునా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరస్తులకు అమ్మాయిలను వేధించే ఆకతాయిలకు భయం ఏర్పాడుతుందన్నారు. చాలా నేరాలు నిఘానేత్రాల భయంతో కట్టడి అవుతున్నాయని హర్షం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి, నాయకులు నత్తికృష్ణా, సబెదా బేగం, బద్దం కుమార్, విజయ్ కుమార్, ప్రభాకర్, బాల్ రాజు, వినోద్ రెడ్డి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ ఆహార పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పి నారాయణరెడ్డి




**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ నియోజకవర్గంలోని ధరూర్ మండల, వికారాబాద్ పట్టణంలో పలు బేకిరిలపై జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేశారు. జిల్లా టాస్క్ ఫోర్స్ సిఐ అంజనేయులు, ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా బేకిరిలో గడువు ముగిసిన, అశుభ్రంగా ఉన్న , సింతటిక్ ఫుడ్ కలర్స్ కలిపిన బేకర్సి ఐటమ్స్‌లను సిజ్ చేసి కేసులు నమోదు చేశారు. జిల్లాలో ఎక్కడ కూడా ప్రజల ప్రాణాలకు ముప్పు కల్గించే, కల్తీ కెమికల్ కలిపిన అమ్మిన, ప్రొత్సహించిన చర్యలు తీసుకుంటామని, ఎవరైన అను మానంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని టాస్క్ ఫోర్స్ ఇన్‌చార్జి అంజనేయులు, జిల్లా ఎస్పి తెలిపారు.

## కూచిపూడి నృత్య కళాకారిణి మౌలికకు సన్మానం



**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ :** ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి యునెస్కో అంతర్జాతీయ నృత్య మండలి సభ్యు రాలు కుమారి మౌలిక బొల్లినాడిని ఆదివారం షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భారత ప్రజాతంత్ర యు వజన సమైక్యల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మ ణ్‌లు పాల్గొని సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సీఐటీయూ, డివైఎఫ్ఐ మహిళా సంఘం వాళ్ళందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ. దేవదానం, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆది నాగరాజు, భాష, శ్రీనివాస్, సైదులు, తిమ్మప్ప, స్నేహసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్‌ఆర్ సెంటర్లకు పనికిరాని సామగ్రి తరలింపు

### *కాప్రా, మల్కాజిగిరి జిహెచ్ఎంసి అధికారులు విస్తృత ప్రచారం




**ప్రజాపక్షం/కాప్రా/మల్కాజిగిరి :** ఇళ్లల్లో పనికి రాకుండా పడి ఉండే సామగ్రిని జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన రీసైకిల్, రీయూస్, రెడ్యూస్ (ట్రిపుల్‌ఆర్) సెంటర్లకు తరలించే ప్రక్రియను కాప్రా, మల్కాజిగిరి సర్కిల్ అధికారులు ముమ్మరం చేసారు. దీని కోసం ఆయా డిప్యూటీ కమిషనర్ల సూచనల మేరకు ఆరోగ్య విభాగ అధికార్లు, పారిశుధ్య విభాగ సిబ్బంది పలు ప్రాంతాల్లో సంచరిస్తూ పరిశుభ్రత ప్రాధాన్యతను వివరిస్తూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో పనికి రాని వస్తువులను తరలిస్తున్నారు. ఆదివారం కాప్రా డివిజన్‌లోని సాయిబాబానగర్,భాస్కరరావు కాలనీ, మాధవపురి, లేక్‌వ్యూ కాలనీ, సాయిబాబా ఆఫీసర్స్ కాలనీ ప్రాంతాల్లో శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, ఎస్ఎఫ్ఎలు సంజీవ, వసంత, ఇన్‌చార్జి ఎస్ఎఫ్ఏ అంజలిలు, మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని రాఖ్ హిల్స్ కాలనీలో మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత, శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌లు అవగాహనా కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఇళ్లల్లో కానీ వ్యాపారస్థలాల నుండి కానీ ప్రతి రోజు వచ్చే చెత్తను తడి పొడిగా వేర్వేరుగా చేసి తమ వద్దకు ఉదయాన్నే చెత్తను తీసుకొనేందుకు వచ్చే స్వచ్ఛ భారత్ ఆటో కార్మికులకు మాత్రమే ఇవ్వాలే తప్ప ఎక్కడ పడితే అక్కడ పడేయవద్దని కోరారు. ప్రతి రోజు బయట పడేసే ప్లాస్టిక్ బాటిల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు, న్యూస్ పేపర్లు, పాత బట్టలు, పుస్తకాలు లాంటి అనేక వస్తువులను తిరిగి ఉపయోగించేందుకు రీసైకిల్, రీయూస్, రెడ్యూస్ (ట్రిపుల్ ఆర్ ) ప్రక్రియ కోసం మల్లాపూర్, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి ప్రాంతాల్లో ట్రిపుల్‌ఆర్ సెంటర్లను ఏర్పాటు చేసామని తెలిపారు. ఇలాంటి వస్తువులను పౌరులందరూ తమ బాధ్యతగా గుర్తించి జిహెచ్ఎంసి నుండి వచ్చే స్వచ్ఛ ఆటో సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని కోరారు.

## 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్, పూడూర్ మండలాల్లో ఫిల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను తనిఖీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత ,రేషన్ కార్డులు అర్హులైన వారికి లబ్ది చేకుర్చేలేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయిలో ఆదివారం మున్సిపల్ పరిధిలోని ధన్నారం , పూడుర్‌లో సర్వే బృందలు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. 21నుండి 24వరకు ఎంపిడిఒలు ,తహసీల్దార్లు ,మండల స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి నారయణ ,ఆర్ఐ సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### అర్హులందరికీ రేషన్ కార్డులు ,గ్రామ సభల్లో నూ దరఖాస్తు చేసుకోవాలి:

జిల్లా వ్యాప్తంగా అర్హత ఉన్న వారందరికీ రేషన్‌కార్డు అందజేస్తామని రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. గ్రామ సభల్లో ,వార్డుల్లో ,ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటని పరిశీలించాలని , అర్హులరేషన్ కార్డులు జారీ చేస్తామని అయాన పేర్కొన్నారు.

## ఆదమరిస్తే అంతే సంగతి

### - ప్రమాదకరంగా రోడ్డు విస్తరణ పనులు



**ప్రజాపక్షం / కొడంగల్:** అదమరిస్తే చాలు అంతేగతి ఎవ్వరు ఎవ్వరికి బాద్యులు కారు అనే సంగతి ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి. కొడంగల్ మహబుబ్‌నగర్ ప్రదాన రహదారి విస్తరణ పనులు జోరుగా సాగుతున్నాయి. కానీ కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డు పక్కన రోడ్డును తవ్వివేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. కొడంగల్ నుంచి కోస్గి వెళ్లే దారిలో హస్నాబాద్ గ్రామ శివారులోని ప్రదాన రహదారికి అనుకొని కాల్వర్టులు నిర్మించేందుకు ఎలాంటి సూచిక బోర్డులు లేకుండా ఇలా అడ్డదిడ్డంగా రోడ్డును తవ్వివేశారు. దాదాపు నెల రోజులు కావస్తున్న ఏ ఒక్కరు పట్టించుకోకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు పనులు దాదాపుగా పూర్తి కావడంతో వాహనాలు అతివేగంతో రాకపోకలు సాగిస్తుంటారు. చిన్న తప్పిదం వల్ల ప్రమాదం జరిగితే దీనికి ఎవ్వరు బాద్యులు అంటు పలువురు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైన కాంట్రాక్టర్‌లు, సంబందిత శాఖ అధికారులు వెంటనే స్పందించి సూచిక బోర్డులు అయిన లేకపోతే పనులు పూర్తి చేయాలని ఆరోపణాలు చేస్తున్నారు.

## ముదిరాజ్‌లను బిసిడి నుండి బిసి ఎకి మార్చడమే చిరకాల స్వప్నం

### కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ముదిరాజ్‌ల చిరకాల సమస్య బిసి డి నుండి బిసి ఎకి మార్చడమేనని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో అఖిల భారత కోలి ముదిరాజ్ జాతీయ ముదిరాజ్ మహాసభ ఎగ్జిక్యూటివ్ సమావేశం నగరంలోని మాదాపూర్‌లోని కావూరి హిల్స్ ఓహోటల్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అఖిల భారతీయ కోలీ ముదిరాజ్ జాతీయ అధ్యక్షులు, గుజరాత్ రాష్ట్ర మాజీ మంత్రి కున్వర్జీ భాయ్ బవాలియా జీ, ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్‌లు హాజరై మాట్లాడారు.

## చెత్తతో నిండిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** పారిశుద్ధ్య పరిరక్షణ కోసం ఓ పక్క స్వచ్ఛ భారత్ పేరిట ఉద్యమ రూపంలో ముందుకు వెళుతుండగా మరో పక్క ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం కారణంగా మల్కాజిగిరిలోని ప్రభుత్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చెత్తచెదారంతో అపరిశుభ్ర వాతావరణం తాండవిస్తోంది. నిత్యం రిజిస్ట్రేషన్ల కోసం వందలాది మంది సంచరించే ఈ కార్యాలయ ప్రాంగణంలో ఎక్కడా చెత్త డబ్బాను ఏర్పాటు చేయక పోవటంతో ఇక్కడికి వచ్చే వా రికి టీ సరఫరా చేసే వ్యాపారస్తులు తెచ్చే టీ తాగి ప్లాస్టిక్ గ్లాసులను ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. దీనికి తోడు గుట్కాలు, పాన్‌లుతిని గోడలపై ఉమ్మేస్తుం డటంతోఇక్కడి వాతావరణం అపరిశుభ్రతకు మారు పేరుగా తయారైంది. ఈ విషయమై సబ్ రిజిస్ట్రార్ దృష్టికి తీసుకొని వెళ్లగా తమ వద్ద పని చేసే పారిశుద్ధ్య పనులు చేసే కాంట్రాక్టు సిబ్బంది ఊరికి వెళ్లిన కారణంగానే ఈ పరిస్థితి నెలకొందని చెప్పారే తప్పా ఎలాంటి పరిష్కార దిశగా వెళ్లక పోవటం గమనార్హం.

## అమ్మవారి సేవలో ప్రజలంతా పాల్గొనాలి: ఎమ్మెల్యే కెపి



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** శ్రీ చిత్తారమ్మ దేవీ అమ్మ వారి సేవలో ప్రజలంతా పాల్గొనాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలోని శ్రీ చిత్తారమ్మ దేవీ జాతర వేడు కలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి భక్తులు తొట్టెల ఊరేగింపు, పోతురాజుల ఆటలు, మేకపోతులు, కోడి పుంజుల బలి తదితర కార్యక్రమాలతో ప్రజలు మొక్కులను తీర్చుకున్నారు. ఈ జాతర ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే కెపి వివేకానంద, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంత రెడ్డిలు వేర్వేరుగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

